క్లుప్తంగా

సన్మానం



నర్సంపేట : యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడిగా తుమ్మలపల్లి సందీప్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా పాదిల్ల నరేశ్, జిల్లా ఉపాధ్యక్షుడిగా రూపిక శ్రావణ్‌కుమార్, మండల అధ్యక్షులుగా పురుషోత్తం సురేశ్, సింగం ప్రశాంత్, ఎలగందుల రాజు, కొత్తకొండ రవివర్మ, బండి హరీశ్ ఎన్నికైన సందర్భంగా వారిని పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయంలో మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ ఆధ్వర్యంలో శుక్రవారం శాలువాలతో సన్మానించారు. అనంతరం పార్వతమ్మ మాట్లాడారు. యూత్ కాంగ్రెస్‌ను బలోపేతం చేస్తూ పార్టీని క్షేత్రస్థాయిలో మరింత విస్తృత పర్చాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ కోతి మమత, జిల్లా ప్రధాన కార్యదర్శులు ఇస్లావత్ పద్మ బాయి, తూటి పావని, బుర్రి సునీత, నెక్కొండ బ్లాక్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రామారపు శిరీశ, పట్టణ ప్రధాన కార్యదర్శి బాణాల స్వప్న, మండల అధ్యక్షులు చెల్పూరి జ్యోతి, మందడపు పార్వతి, బండి పద్మ, తాటిపర్తి నాగేంద్రమ్మ, రాజమల్లు సుజాత, తదితరులు పాల్గొన్నారు.

సీఎం కప్ పోటీలను విజయవంతం చేయాలి



నర్సంపేట రూరల్ : సీఎం కప్‌లో గ్రామ, మండల స్థాయి క్రీడాపోటీలను విజయవంతం చేయాలని ఎంపీడీఓ శ్రీనివాసరావు కోరారు. నర్సంపేటలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పోటీల నిర్వహణకు సకాలంలో ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. అధికారులు, సిబ్బంది సమన్వయంతో పని చేయాలని చెప్పారు. సమావేశంలో ఎస్‌జీఎఫ్‌ఐ జిల్లా సెక్రటరీ, పీడీ సారంగపాణి, అసిస్టెంట్ సెక్రటరీ, మండల ఇన్‌చార్జ్ పీడీ స్వామి, స్టేడియం కోచ్ మహేశ్, అరుణ తదితరులు పాల్గొన్నారు.

'సఖి'లో అధ్యయనం



గీసుకొండ : సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో మండలానికి చెందిన 10 గ్రామాల కమ్యూనిటీ మహిళా లీడర్లు వరంగల్ నగరంలోని సఖి సెంటర్‌ను శుక్రవారం సందర్శించి అధ్యయనం చేశారు. సఖి కేంద్రంలో లభిస్తున్న సేవలు, సదుపాయాలపై అడ్మినిస్ట్రేటర్ వల్లె శ్రీలత వివరించారు. బాధిత మహిళలు, బాలల సంరక్షణ చర్యలతోపాటు రక్షణ చట్టాలపై అవగాహన కలిగించారు. కార్యక్రమంలో న్యాయవాది శోభారాణి, కౌన్సిలర్లు సుర్జహాన్, స్వప్న, తిరుమల, సర్వోదయ ఉద్యోగులు ఇందిర, రవీందర్, అక్తర్, వాణి, తదితరులు పాల్గొన్నారు.

జీఓ నంబర్ 317ను రద్దు చేయాలి

నెక్కొండ : ఉద్యోగుల స్థానికతకు నష్టం కలిగించేలా ఉన్న క్రమంలో జీఓ నంబర్ 317ను రద్దు చేయాలని తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల ఫోరం (టీపీఎస్ఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి దయ్యాల సదానందం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆ ఫోరం ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఉద్యోగులు శుక్రవారం నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. అనంతరం నిరసన పోస్టర్‌ను ప్రదర్శించారు. ఈ సందర్భంగా సదానందం మాట్లాడారు. ఈనెల 8న హైదరాబాద్‌లోని ధర్నా చౌక్‌లో తలపెట్టిన మహాధర్నాను జయప్రదం చేయాలని కోరారు.

నాటుసారా స్వాధీనం

నెక్కొండ : మండలంలోని హరిచంద్రునాయక్ తండాలో పోలీసులు శుక్రవారం దాడి చేసి రూ.8 వేల విలువైన 20 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సై మహేందర్ వివరాలు వెల్లడించారు. తండాకు చెందిన రాములు నాటుసారా తయారీకి పాల్పడుతున్నట్టు సమాచారం అందడంతో పోలీసులు దాడి చేశారు. నాటుసారా స్వాధీనం చేసుకుని 500 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసి రాములుపై కేసు నమోదు చేసినట్టు ఎస్సై తెలిపారు.

బీఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్

నల్లబెల్లి/రాయపర్తి/పర్వతగిరి : మాజీ మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి అరెస్టులను నిరసిస్తూ హైదరాబాద్‌కు తరలివెళ్లనున్నారనే సమాచారం మేరకు నల్లబెల్లి, రాయపర్తి, పర్వతగిరి మండలాలకు చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులను సంబంధిత పోలీసులు శుక్రవారం ముందస్తుగా అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అనంతరం వ్యక్తిగత పూచీకత్తుపై వదిలేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు నిరసన తెలిపారు.

చలికాలం.. మూగ జీవాలకు సంకటం

- పశువులు వ్యాధుల బారిన పడే ప్రమాదం
- పీపీఆర్ వ్యాక్సిన్‌తో రక్షణ

సంగెం : చలికాలం.. మూగ జీవాలకు ప్రాణ సంకటం.. చలి తీవ్రతతో అవి విలవిలలాడే అవకాశాలు ఎక్కువ. వాతావరణంలో మార్పుల వల్ల పశువులు, జీవాలకు సంక్రమించే వ్యాధులతో పెంపకందారుల్లో ఆందోళన వ్యక్తం అవుతోంది. ముందస్తు జాగ్రత్తలతో జీవాలను వ్యాధుల బారి నుంచి రక్షించొచ్చని పశు వైద్యుడు డాక్టర్ వల్లె రాజు తెలిపారు.

కొద్ది రోజులుగా చలి తీవ్రత, వాతావరణంలో మార్పుల నేపథ్యంలో పశువుల్లో విపరీతమైన తుమ్ములు రావడం, కళ్లు, ముక్కు నుంచి నీరు కారడం, దగ్గు, జలుబు వంటి అనారోగ్య సమస్యలు తలెత్తుతాయి. క్రిములు సోకి అంటువ్యాధుల బారిన పడడంతోపాటు ఆరు బయట మేత మేయడం వల్ల శ్వాసకోశ సంబంధిత సమస్యలతో సతమతమయ్యే అవకాశాలు మెండుగా ఉన్నాయి. మండలంలోని 33 గ్రామాల పరిధిలో 7 వేల 486 పశువులు, 10 వేల 847 గేదెలు, 54 వేల 420 గొర్రెలు, 5 వేల 25 మేకలు, 743 కోళ్లు ఉన్నట్టు గణాంకాలు చెబుతున్నాయి. పశువులు చలితీవ్రత కారణంగా దొమ్మరోగం, గాలికుంటూ, ఫుట్‌రాట్, నిమోనియా, చిటుకు, పీపీఆర్ వంటి వ్యాధుల బారిన పడే అవకాశాలున్నాయి. ఈ వ్యాధులకు పలు రకాల బ్యాక్టీరియాలు, వైరస్‌లు, పరాన్న జీవులు కారణం. పశువులు జ్వరం బారిన పడడంతోపాటు



గొర్రెకు వ్యాక్సిన్ వేస్తున్న పశు వైద్యాధికారి రాజు

శ్వాస పీల్చుకోకపోవడం, ఎగశ్వాస రావడం, ముక్కు రంధ్రాలు వెడల్పు కావడం కనపడతాయి. సకాలంలో చికిత్స చేయించకపోతే ఊపిరితిత్తులు వాచి చీము పట్టే ప్రమాదం ఉంది.

జాగ్రత్తలు తప్పనిసరి

వ్యాధుల నివారణకు పెంపకందారులు, పాడి రైతులు తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకోవాలి. పశువులు, జీవాలకు గాలి, వెలుతురు వచ్చేలా ఏర్పాట్లు చేయాలి. వాతావరణం అనుకూలంగా లేనప్పుడు జీవాలను బయటకు వదలకూడదు. పశులను, పాకలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలి. అలాగే పీపీఆర్ (పెస్టెడెస్ పెటిట్స్ రుమినెంట్స్) టీకాలు వేయిస్తే రోగాల బారి నుంచి రక్షించవచ్చు.

మూగజీవాల రక్షణపై శ్రద్ధ చూపాలి

పశువులు, జీవాలు రోగాల బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రధానంగా గొర్రెలు, మేకల్లో పీపీఆర్ (ముసర, చీడపారుడు వ్యాధి) సోకే అవకాశం ఎక్కువ. ఈ పరిస్థితిలోనే 90 శాతం జీవాలు మృతి చెందే అవకాశాలున్నాయి. పెంపకందారులు వ్యాధుల నివారణపై అవగాహన పెంచుకోవాలని పశువైద్యుల సూచనలు, సలహాలు పాటించాలి. పీపీఆర్ వ్యాక్సిన్ చేయించాలి.

- డాక్టర్ వల్లె రాజు, పశు వైద్యాధికారి

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక



నల్లబెల్లి : సాయితేజను అభినందిస్తున్న హెచ్‌ఎం



చెన్నారావుపేట : అభినందిస్తున్న హెచ్‌ఎం

నల్లబెల్లి/చెన్నారావుపేట/గీసుకొండ : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో నల్లబెల్లి, చెన్నారావుపేట, గీసుకొండ మండలాలకు చెందిన విద్యార్థులు భూమ సాయితేజ, కళ్లెపు హరిప్రియ, బాదావత్ ప్రశాంత్, లక్షయ్, స్వీటీ, అన్షు ప్రతిభ చాటి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా వారిని ఆయా పాఠశాలల్లో హెచ్‌ఎంలు అనురాధ, జయ, జ్యోతిర్మయి, ఉపాధ్యాయులు శుక్రవారం అభినందించి మాట్లాడారు. విద్యార్థులు అండర్ 17 విభాగంలో ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు.

బేస్‌బాల్ పోటీల్లో..

చెన్నారావుపేట : బేస్‌బాల్ పోటీలలో ఉప్పరపల్లి హైస్కూల్ 9వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఆర్ స్పందన, డి అక్షితలు ఉత్తమ ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్టు తెలిపారు. ఈనెల 7, 8, 9 తేదిలో జగిత్యాలలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలో పాల్గొంటారని తెలిపారు.

కబడ్డీ పోటీల్లో..

సంగెం : మండలంలోని మొండ్రాయి ప్రభుత్వ హైస్కూల్ విద్యార్థి చెవ్వ తేజ కబడ్డీ సీనియర్ బాలికల విభాగంలో ప్రతిభ చాటి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యింది. ఈ సందర్భంగా ఆమెను ఫిజికల్ డైరెక్టర్ ముఖర్జీ, అమ్మ ఆదర్శ కమిటీ చైర్‌పర్సన్ అనుముల శ్రీలత, హెచ్‌ఎం విజయ, ఉపాధ్యాయులు అభినందించారు.



సంగెం : విద్యార్థిని అభినందిస్తున్న హెచ్‌ఎం

వ్యాసరచన పోటీల్లో..

నెక్కొండ : పాఠశాల విద్యా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి వ్యాసరచన పోటీల్లో మండల కేంద్రంలోని గురుకుల పాఠశాల విద్యార్థులు ఎర్రోజు హాసిని, వేముల హాసిని ప్రతిభ చాటి బహుమతులు గెల్చుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ప్రిన్సిపాల్ మమత, ఉపాధ్యాయులు అభినందించారు.

హామీల అమలులో కాంగ్రెస్ విఫలం

- బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాణాప్రతాప్

నర్సంపేట : ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణాప్రతాప్‌రెడ్డి విమర్శించారు. యాత్ర ప్రముఖ్ కట్ల రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో దుగ్గొండి మండలంలోని గిర్నిబావి నుంచి దుగ్గొండి, నల్లబెల్లి మీదుగా నర్సంపేట వరకు శుక్రవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సంపేటలోని అంబేడ్కర్ సెంటర్‌లో నిర్వహించిన సమావేశంలో రాణాప్రతాప్‌రెడ్డి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులను, కార్మికులను, ఉద్యోగులను, అన్ని వర్గాల ప్రజలనూ వంచిస్తోందని మండిపడ్డారు. కార్యక్రమంలో ఆ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ వడ్డేపల్లి నర్సింహరాములు, నియోజకవర్గ నేత కంభంపాటి



సమావేశంలో మాట్లాడుతున్న రాణాప్రతాప్‌రెడ్డి

పుల్లారావు, జిల్లా ఉపాధ్యక్షుడు రేసు శ్రీనివాస్, యాత్ర ప్రముఖ్ తడక వినయ్, జిల్లా కార్యదర్శి తడక అశోక్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు భానోతు వీరన్న, జిల్లా అధికార ప్రతినిధి మల్యాల వినయ్, యువ మోర్చా జిల్లా జనరల్ సెక్రటరీ దయాకర్, మండల అధ్యక్షులు రాజేందర్, ప్రతాప్ రెడ్డి, మహేందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నర్సంపేట : నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



నర్సంపేట : నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



నర్సంపేట రూరల్ : కమ్మపల్లిలో..



అంబేడ్కర్ ఆశయాలను కొనసాగించాలి

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ ఆశయాలను కొనసాగించాలని నాయకులు, ప్రజాప్రతినిధులు ఆకాంక్షించారు. అంబేడ్కర్ 68వ వర్ధంతి సందర్భంగా జిల్లాలోని నర్సంపేట, వర్ధన్నపేట, రాయపర్తి, నల్లబెల్లి, నెక్కొండ, చెన్నారావుపేట, దుగ్గొండి, పర్వతగిరి, సంగెం, తదితర మండలాల్లో ఆయన విగ్రహాలకు, చిత్రపటాలకు రాజకీయ పార్టీల, ప్రజాసంఘాల నాయకులు శుక్రవారం ఘనంగా నివాళులర్పించారు. పలు ప్రభుత్వ, ప్రైవేట్ స్కూళ్లు, కాలేజీల్లోనూ అధ్యాపకులు, విద్యార్థులు నివాళులర్పించారు. అంబేడ్కర్ సేవలను స్మరించారు.

- సాక్షి నెట్‌వర్క్



నల్లబెల్లి : నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



నెక్కొండ: నివాళులర్పిస్తున్న రంజిత్‌రెడ్డి, నాయకులు



రాయపర్తి : బీఆర్ఎస్ కార్యాలయంలో...



సంగెంలో : నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే, నాయకులు



చెన్నారావుపేట : ఎస్‌బీఐలో..



దుగ్గొండి: లక్ష్మీపురంలో..



వర్ధన్నపేట : నివాళులర్పిస్తున్న నాయకులు

అయ్యప్పస్వామికి దివ్య పడిపూజ

నర్సంపేట : పట్టణంలోని శ్రీధర్మశాస్తా అయ్యప్ప స్వామి ఆలయంలో ఆలయ కమిటీ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ గుప్తా ఆధ్వర్యంలో అర్చకుడు దేవేశ్ మిశ్రా అయ్యప్ప స్వామికి శుక్రవారం ఘనంగా దివ్య పడిపూజ, పుష్పాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వంగేటి పద్మావతి గోవర్ధన్, మట్టపల్లి అమృతమ్మ జగ్గారావు, జంగాల పద్మ విశ్వనాథం, బగ్గి ప్రత్యూష రాజు అయ్యప్పస్వామికి అభిషేక పూజలు చేపట్టారు. అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు పైస సురేశ్, ప్రధాన కార్యదర్శి చింతల కమలాకర్‌రెడ్డి, కోశాధికారి దొడ్డ రవీందర్ గుప్తా, మాదారపు చంద్రశేఖరం, శ్రీరాం ఈశ్వరయ్య, వంగేటి గోవర్ధన్, చకిలం కృష్ణమూర్తి, శ్రీరాముల శంకరయ్య, బండారుపల్లి చెంచారావు, పాలకుర్తి



అయ్యప్పస్వామి విగ్రహాన్ని తీసుకొస్తున్న భక్తులు

శ్రీనివాస్, వజినపల్లి శ్రీనివాస్, శింగిరికొండ వేణుగోపాల్, పిన్న రామనాథం, దొడ్డ వేణు, మల్యాల రాజు, శ్రీరాముల కార్తీక్, భరత్, ఆకుల ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌బీఎస్‌కే ఆధ్వర్యంలో వైద్యశిబిరం

దుగ్గొండి : మండలంలోని దేశాయిపల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో ఆర్‌బీఎస్‌కే ఆధ్వర్యంలో శుక్రవారం వైద్యశిబిరం నిర్వహించారు. విద్యార్థులకు రక్త పరీక్షలు చేసి హిమోగ్లోబిన్ పర్సెంటేజీని పరీక్షించారు. రక్తహీనతతో బాధపడుతున్న విద్యార్థులకు సిరప్‌లు, ట్యాబ్‌లెట్లు అందజేశారు. కార్యక్రమంలో వైద్యులు గుండా రవీందర్, మృదుల, ఏఎన్‌ఎం దివ్య, హెచ్‌ఎం రవికుమార్, ఉపాధ్యాయులు పర్వీన్ ఫాతిమా, ఇంద్రసేనారెడ్డి, వాణి, అనంతరెడ్డి, రఘుపతి, ఉమారాణి, అరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహార లోపంపై అవగాహన

గీసుకొండ : మండలంలోని వంచనగిరి మోడల్ స్కూల్ విద్యార్థులకు ఇన్‌స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్‌మెంట్ ఆధ్వర్యంలో పౌష్టికాహార లోపంపై అవగాహన కలిగించారు. పౌష్టికాహార ప్రాధాన్యత, అయోడిన్ లోపంతో తలెత్తే సమస్యలపై వివరించారు. ఆరోగ్య పరిరక్షణ కోసం తీసుకోవాల్సిన ఆహారంపై చైతన్యవంతం చేశారు. కార్యక్రమంలో ఐసీడీ కన్సల్టెంట్ వంశీ, ప్రిన్సిపాల్ బయ్య సునీత, డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ నల్లబెల్లి రాజు, కొత్తపెల్లి శివ తదితరులు పాల్గొన్నారు.

ఐక్యతతోనే సంఘం అభివృద్ధి

నర్సంపేట రూరల్ : ఐక్యతతోనే పరపతి సంఘాలు అభివృద్ధి సాధించగలవని సర్వాపురం మార్కండేయ పరపతి సంఘం అధ్యక్షుడు కూచన రవీందర్ స్పష్టం చేశారు. నర్సంపేటలోని సర్వాపురంలోని ఆ సంఘ కార్యాలయ ఆవరణలో శుక్రవారం నిర్వహించిన పాలకవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 8న తలపెట్టిన పద్మశాలీ సంఘం నూతన కార్యాలయ ప్రారంభాన్ని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం పద్మశాలీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పద్మశాలీ సంఘం ప్రధాన కార్యదర్శి సామల ఎల్లేషం, కోశాధికారి సిరిమల్లె నరేందర్, ఉపాధ్యక్షులు గూట్ల కనకయ్య, కుసుమ భాస్కర్, సభ్యులు కూచన రాజు, దేవులపల్లి వేణుగోపాల్, సంగెపు హరిప్రసాద్, గంజి రామకృష్ణ, కుసుమ నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఆసక్తితో చదివితే ఫలితాలు

నర్సంపేట రూరల్ : విద్యార్థులు ఆసక్తితో చదివితే మెరుగైన ఫలితాలు రావడం ఖాయమని బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ రాజేంద్రప్రసాద్‌రెడ్డి తెలిపారు. నర్సంపేట మండలంలోని లక్నెపల్లి శివారులోని బాలాజీ నర్సింగ్ కళాశాలలో నర్సింగ్ విద్యార్థులు, తల్లిదండ్రులకు శుక్రవారం ఏర్పాటు చేసిన ఓరియెంటేషన్ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. నర్సింగ్ పరిశోధన, క్లినికల్ సమస్యలపై ఆసక్తి పెంచుకుంటూ సులభతరమైన పద్ధతులను పాటించాలని చెప్పారు. కార్యక్రమంలో బాలాజీ విద్యాసంస్థల ట్రెజరర్ వనజారెడ్డి, సెక్రటరీ రాజేశ్వర్‌రెడ్డి, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ భాను రేఖ, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ హరిహరన్, అకడమిక్ కోఆర్డినేటర్ నారాయణ, ఏఓ సురేశ్ పాల్గొన్నారు.

'పుస్తకమిత్ర' ప్రారంభం

ఖానాపురం : మండలంలోని బుధరావుపేట గ్రామంలోని ఆదర్శ పాఠశాలలో ఎన్ఆర్ఐ వీపీ మిత్ర సహకారంతో పుస్తక మిత్ర పూర్తిస్థాయి గ్రంథాలయాన్ని ప్రిన్సిపాల్ పెర్క సునీత, సామాజిక వేత్త పింగిళి నాగరాజుతో కలిసి ఎంఈఓ శ్రీదేవి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈఓ శ్రీదేవి మాట్లాడారు. విద్యార్థులే నిజమైన సంపన్నులని తెలిపారు. గ్రంథాలయాను ఏర్పాటు చేస్తూ విద్యార్థులకు సేవ అందిస్తున్నారంటూ రవికుమార్‌ను అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుదర్శనాచారి, శ్రీధర్, మల్లికార్జున్, రాజేంద్రప్రసాద్, విఘ్నేశ్వర్, రాజేందర్, పాలకుర్తి రాజ్‌కుమార్, స్రవంతి, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

చెన్నారావుపేట : గొల్లకురుమల సమస్యలు పరిష్కరించాలని జీఎంపీఎస్ జిల్లా కార్యదర్శి పరికి మధూకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన ఆధ్వర్యంలోని బృందం మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రషీద్‌కు శుక్రవారం వినతిపత్రం అందజేసింది. అనంతరం మధూకర్ మాట్లాడారు. గతంలో డీడీలు తీసిన గొల్ల కురుమలకు రెండో విడత గొర్రెలు పంపిణీ చేస్తామని, మిగిలిన వారికి వారికి రూ.2 లక్షలు చొప్పున నగదు బదిలీ చేస్తామని అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. జీఓ నంబర్ 559, 1016లను పూర్తిస్థాయిలో అమలు చేయాలని కాంక్షించారు. సమస్యల పరిష్కారం కోసం ఈనెల 12న హైదరాబాద్‌లోని తలపెట్టిన ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సంఘం మండల కార్యదర్శి జక్క రవి, ఉపాధ్యక్షులు కుక్కల అశోక్, జక్క వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

రోడ్లపై ధాన్యం ఆరబోయొద్దు


పర్వతగిరి/సంగెం : రోడ్లపై ధాన్యం ఆరబోయొద్దని రైతులను పర్వతగిరి సీఐ రాజగోపాల్ శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. పర్వతగిరి సర్కిల్ పరిధిలోని సంగెం, పర్వతగిరి, ఐనవోలు పోలీస్‌స్టేషన్ల పరిధిలోని పలు గ్రామాల్లో పలువురు రైతులు రోడ్లపైనే ధాన్యం ఆరబోస్తున్నట్టు తమ దృష్టికి వచ్చిందని పేర్కొన్నారు. ధాన్యం రోడ్లపై ఆరబోస్తే వాహనదారులు ప్రమాదాల బారిన పడే అవకాశం ఉందని తెలిపారు. రోడ్లపై ఆరబోసిన ధాన్యం కారణంగా ఎవరైనా ప్రమాదానికి గురైతే బాధ్యులైన రైతులు కేసుల పాలవుతారని స్పష్టం చేశారు. రైతులు కల్లాల్లో, అవకాశం ఉన్న ఇతర ప్రాంతాల్లో ఎవరికీ ఇబ్బంది కలిగించకుండా ధాన్యం ఆరబోసుకోవాలని సూచించారు. రోడ్లపై ధాన్యం ఆరబోస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

'ఆల్ ఇన్ వన్' అందజేత



రాయపర్తి : మండలంలోని కొండాపురం గ్రామంలోని ప్రభుత్వ హైస్కూల్‌లో పదో తరగతి విద్యార్థులకు గ్రామానికి చెందిన అట్టపల్లి లక్ష్మీనారాయణ జ్ఞాపకార్థం ఆయన కుమారులు పురుషోత్తమరావు, రాము ప్రభు శుక్రవారం ఆల్ ఇన్ వన్ గైడ్‌లు అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు నాగకుమారి మాట్లాడారు. విద్యార్థులు క్రమశిక్షణతో ప్రణాళికాయుతంగా చదువుకుని వార్షిక పరీక్షలో 10 జీపీఏ సాధించాలని సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎద్దు కొమురయ్య, బీఆర్ఎస్ నాయకుడు ఎద్దు రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రధానోపాధ్యాయుడికి అవార్డు ప్రదానం



నల్లబెల్లి : మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలో పని చేస్తున్న ప్రధానోపాధ్యాయుడు మహ్మద్ సర్వర్ అహ్మద్‌కు మాజీ ఎంపీపీ బానోత్ సారంగపాణి శుక్రవారం శ్రీరాముల శ్రీనివాస్ మెమోరియల్ అవార్డు అందజేశారు. తొలుత సర్వర్ అహ్మద్‌ను సత్కరించి మెమోంటో, రూ.10 వేల 116 నగదు అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ సారంగపాణి, బట్టు సాంబయ్య మాట్లాడారు. సర్వర్ అహ్మద్‌ను అభినందించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి కోటిలింగాచారి, నాయకులు ఊడుగుల ప్రవీణ్, గందె శ్రీనివాస్, రాజారాం, కొర్నేల్, గూబ రాజు, బొట్ల నరేశ్, పీఆర్‌టీయూ రాష్ట్ర కార్యదర్శి సలేంద్రం, తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర

- టీపీసీసీ సభ్యుడు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి

నెక్కొండ : ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే రైతులకు మద్దతు ధర లభిస్తుందని టీపీసీసీ సభ్యుడు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి స్పష్టం చేశారు. మండలంలోని అప్పల్‌రావుపేటలో గ్రామ రైతు సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీశ్‌రెడ్డితో కలిసి రంజిత్‌రెడ్డి శుక్రవారం ప్రారంభించి మాట్లాడరు. తూకం, కోత పేరుతో రైతులను ఇబ్బందులకు గురి చేయొద్దని మిల్లర్లు, అధికారులను కోరారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించే బాధ్యత అధికారుల మీదే ఉందన్నారు. సన్న రకం



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న రంజిత్‌రెడ్డి

ధాన్యానికి ప్రభుత్వం మద్దతు ధరతోపాటు రూ.500 బోనస్ అందిస్తోందని తెలిపారు. రైతులు దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

గర్భిణులకు దంత సంరక్షణ తప్పనిసరి

- ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్ రామ్మూర్తి

వర్ధన్నపేట : గర్భిణులు దంతాలను తప్పనిసరిగా సంరక్షించుకోవాలని పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రామ్మూర్తి స్పష్టం చేశారు. ఆస్పత్రిలో గర్భిణుల దంత సంరక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. దంత సమస్యలతో గర్భస్థ శిశువుపై దుష్ప్రభావం పడే అవకాశం ఉందన్నారు. మూడె నెలల కోసారి తప్పనిసరిగా దంత పరీఓలు చేయించుకోవాలని చెప్పారు. అనంతరం ఆస్పత్రి దంత వైద్య నిపుణురాలు డాక్టర్ అపర్ణ, గైనకాలజిస్టు డాక్టర్ పూర్ణిమ మాట్లాడారు. చిగుళ్లు, పళ్ల సమస్యలను గర్భస్థ దశలో పిండం ఎదుగుదలను నిరోధించి తక్కువ బరువు, నెలలు నిండని ప్రసవాలు అయ్యే అవకాశం ఉంటుందని తెలిపారు. హార్మోన్ల స్థాయిల్లో హెచ్చు తగ్గుదలతో గర్భిణుల్లో దంత సమస్యలు తీవ్ర రూపం దాల్చే ప్రమాదం ఉందన్నారు. అనంతరం గర్భిణులకు మౌత్ వాష్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ భరత్‌రెడ్డి, హెడ్ నర్స్ మిలియం, నర్సింగ్ సూపరింటెండెంట్ ఫ్లోరెన్స్, సిబ్బంది పాల్గొన్నారు.



మౌత్ వాష్ అందజేస్తున్న డాక్టర్ రామ్మూర్తి